
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
గురువారం 3 ఏప్రిల్ 2025 | పేజీలు 8



- 'యువగళం'లో ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉన్నా
- ప్రకాశంలోనే తొలి రిలయన్స్ సిబిజి ప్లాంట్‌కు శ్రీకారం
- సిబిఎన్ పి4 విధానానికి రిలయన్స్ సిబిజి ప్లాంట్లతో నాంది
- పేదరికం లేని ప్రకాశం జిల్లా సాధించి తీరుతాం
- అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే టార్గెట్
- కనిగిరి ప్రాంతంలోనే 50 సిబిజి ప్లాంట్లు ఏర్పాటు చేస్తాం
- త్వరలోనే కనిగిరి ట్రిపుల్ ఐటికి శంకుస్థాపన చేస్తా
- రిలయన్స్ సిబిజి ప్లాంట్లతో 2.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలు
- తప్పుడు ప్రచారాలు చేస్తే సహించను...రెడ్ బుక్‌లోకి ఎక్కిస్తా
- దివాకరపురంలో రిలయన్స్ సిబిజి ప్లాంట్‌కు మంత్రి నారా లోకేష్ భూమిపూజ

# నేను మాట నిలబెట్టుకున్నా..





4,5 లో...

## అడగకుండానే కనిగిరికి వరమిచ్చిన లోకేష్

- జిల్లా చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు
- వైసీపీ పాలనలో పరిశ్రమలను పొరుగు రాష్ట్రాలకు తరిమివేశారు
- పది నెలల్లోనే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం
- దివాకరపల్లి సభలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజని దివాకరపల్లి సభలో పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. సీబీజీ ప్లాంట్ కు భూమి పూజ అనంతరం సభలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో పరిశ్రమల సాధనలో కృషి చేసిన మంత్రి నారా లోకేష్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీఎస్ విజయానంద్‌కి, రిలయన్స్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు. రిలయల్స్ తన మొదటి సీబీజీ ప్లాంట్‌ను ప్రకాశం జిల్లాలో స్థాపించడం పట్ల సంతోషంగా ఉందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ మరువలేనిదన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. 20 లక్షల

మిగతా 3లో

## నేడు సీబీజీ.. రేపు ఇండో సోల్.. తరువాత బీపీసీఎల్

- లోకేష్ పాదయాత్రలో చెప్పారు.. తొమ్మిది నెలల్లో చేశారు
- వెనుకబడిన ప్రకాశం జిల్లాకు రూ.1.50 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు
- కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుంది
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



కనిగిరి, మేజర్‌న్యూస్: లోకేష్ పాదయాత్ర సందర్భంగా వెనుకబడిన ప్రకాశం జిల్లాకు ఏదో ఒకటి చేయాలని ఇచ్చిన మాటకు కట్టుబడి అధికారంలోకి వచ్చిన కేవలం తొమ్మిది నెలల్లోనే రూ. 650 కోట్లతో రిలయన్స్ సీబీజీ ప్లాంట్‌ను కనిగిరికి తెచ్చారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో రిలయన్స్ సీబీజీ ప్లాంట్ శంకుస్థాపనలో మంత్రి నారా లోకేష్‌తో కలిసి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ

మిగతా 3లో



## ప్రశాంతంగా ముగిసిన కనిగిరి పర్యటన

3 లో...


భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించిన ఎస్పీ ఏఆర్ దామోదర్

## సీబీజీ ఏర్పాటుతో పశ్చిమ ప్రాంతం అభివృద్ధి: కలెక్టర్



రిలయన్స్ కంప్రెస్డ్ బయో గ్యాస్ పరిశ్రమ శంకుస్థాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మాట్లాడుతూ 14,323 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రకాశం జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. జిల్లాలో 22,88,026 మంది జనాభా కలిగి 5,47,350 మంది రైతులతో వ్యవసాయ ఆధారిత జిల్లాగా ఉందని తెలిపారు. జిల్లాలో ఒక లక్షా 16 హెక్టార్స్ బీడు భూములు కలిగి ఉండగా, అందులో కనిగిరి ప్రాంతంలో అత్యధిక భూములు కలిగి వున్నాయన్నారు. పారిశ్రామిక, ఆర్థిక రంగాల్లో వెనుకబడిన ప్రకాశం జిల్లాలో అనేక పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ ఎపి నెడ్ క్యాప్ ద్వారా రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారికి జిల్లాలో అయిదు మండలాలు పెద చెర్లోపల్లి, కొనకనమిట్ల, కురిచేడు, తర్లుపాడు, కొమరోలు మండలాల పరిధిలో 4,993 ఎకరాల ప్రభుత్వ భూమిని 4 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్స్‌ను నిర్మించుటకు కేటాయించడం జరిగిందన్నారు. సుమారు 600 కోట్ల పెట్టుబడితో 4 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంటు ద్వారా ప్రతి రోజు 80 మెట్రిక్ టన్నుల సిబీజీ గ్యాస్ ఉత్పత్తి లక్ష్యం కాగా, రానున్న 5 సంవత్సరాలలో ప్రతి రోజు 100 మెట్రిక్ టన్నుల ఉత్పత్తికి చేరుకుంటుందన్నారు. జిల్లాలో ఈ ప్రాజెక్ట్ వలన సుమారు 2 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించడం జరుగుతుంది. ఎన్నో కుటుంబాలకు ఉపాధి సౌకర్యం

మిగతా 3లో



## భూముల రీసర్వేతో పాటు నీటి పన్నులు వసూలు చేయండి

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో భూముల రీ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర భూ పరిపాలన ఆదనపు కమిషనర్ ప్రభాకర్ రెడ్డి కలెక్టర్‌ను ఆదేశించారు. బుధవారం అమరావతి సచివాలయం నుండి రాష్ట్ర భూ పరిపాలన ఆదనపు కమిషనర్ జిల్లా కలెక్టర్లతో భూముల రీసర్వే, నీటి పన్ను వసూలు పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర భూ పరిపాలన అదనపు కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో భూముల రీ సర్వే ని ప్రభుత్వం విధించిన గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ భూములకు సంబంధించిసాగునీటి పన్ను వసూలు చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో బాపట్ల జిల్లా నుండి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి,జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపట్నం ఇంచార్జ్ తహసీల్దారుగా శ్రీనివాసరావు బాధ్యతలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం ఇంచార్జ్ తాసిల్దారుగా మోర్ల శ్రీనివాసరావు బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. నిన్నటి వరకు నిజాంపట్నం తాసిల్దారిగా విధులు నిర్వహించిన షాకీర్ పాషా సెలవుపై వెళ్లిపోయారు. రేపల్లె రెగ్యులర్ తాసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న ఎం శ్రీనివాసరావుని నిజాంపట్నం ఇన్చార్జి తాసిల్దారుగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా వీఆర్వో, వీఆర్ఏ కార్యాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి మండల ప్రజలు వివిధ రకాల పనుల కోసం కార్యాలయానికి వస్తూ ఉంటారు వారికి మీరంతా అందుబాటులో ఉండి వారి సమస్యలను త్వరగాతిను పరిష్కరించా లని ఆయన వారిని ఆదేశించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ ఎం. శ్రీనివాసరావుకి కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామ అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం



రేపల్లె, మేజర్‌న్యూస్: గ్రామాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రోడ్లు, తాగునీరు, విద్యుత్ సమస్యలు లేకుండా గ్రామాలను అభివృద్ధి పదంలో నడిపిస్తామని రేపల్లె తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు. ఎం జి ఎన్ ఆర్ ఈజీఎస్ గ్రాంట్ ద్వారా విడుదలైన 12లక్షల నిధులతో రేపల్లె రూరల్ మండలం తుమ్మల గ్రామంలో బుధవారం రోడ్డు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ మారుమూల గ్రామాలకు ప్రయాణం చేయాలంటే రోడ్లు లేక గుంతలమయంతో వాహనదారులు అనేక సమస్యలకు గురయ్యారని, తాగునీరు కొరత లేకుండా ఆయా గ్రామాలలో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని శివప్రసాద్ వివరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీ ధరరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు రేపల్లె సురేష్, ధర్మ తేజ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలి: ఎమ్మెల్యే




వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య కేంద్ర సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సూచించారు.బుధవారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలకు కావలసిన సదుపాయాలు, అభివృద్ధికి కావలసిన నిధుల సమీకరణకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ కేంద్రంలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రం ద్వారా వైద్య సేవలు విస్తృత పరచాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన అభివృద్ధి కమిటీ సభ్యులు గొట్టిపాటి నరహరి ప్రసాద్,వేల్పుల రవి ప్రసాద్‌లచే ప్రమాణ స్వీకారం చేయించారు.కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జరీనా పర్వీన్, గ్రామ సర్పంచ్ సజ్జ శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ,తహసిల్దార్ సుశీల,టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచితంగా దివ్యాంగులకు పరికరాలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల పరిధిలోని దివ్యాంగు(వికలాగు)లందరూ వారికి అవసరమైన పలు పరికరాలను ఉచితంగా అందించేందుకు సంస్థ దరఖాస్తులు కోరబడుతున్నదని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ వెంకటరమణ బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా ఎండీఓ మాట్లాడుతూ నెల్లూరుకు చెందిన ఆలింకో సహకార సంస్థ వారు వికలాంగులకు కావలసిన వీల్ చైర్లు,చేతి కర్రలు,వినికిడి యంత్రాలు మొదలగు వాటిని ఉచితంగా సరఫరా చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి సర్క్యులర్లో తెలిపారని ఆమె తెలిపారు.భట్టిప్రోలు మండలంలో ఉన్న అన్ని గ్రామ పంచాయితీల నందలి దివ్యాంగులందరూ సచివాలయ సిబ్బందిచే ఇంటింటి సర్వే ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందని మరియు సకలములో సకాలంలో తమ పేర్లు నమోదు చేసుకొనని ఎడల మీ గ్రామపంచాయతీ నందు పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. తదుపరి జిల్లా కలెక్టర్ నిర్ణయించిన తేదీ నందు మీ గ్రామంలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించి ఆలింకో సహకార సంస్థ నెల్లూరు వారి వద్దకు తీసుకువెళ్లి మీకు కావలసిన పరికరాలను అందజేచేస్తారని ఎండిఓ తెలిపారు.

# మహిళ స్వయం ఉపాధి కల్పన నైపుణ్యాలపై శిక్షణ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆర్థిక స్వావలంబన కోసం మహిళలు కృషి చెయ్యాలని, తన కాళ్ళ మీద తాను నిలబడగలిగిన స్త్రీలో ఆత్మవిశ్వాసం కూడా ద్విగుణీకృతం అవుతుందని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.పి.ప్రసూన రాణి అన్నారు. ఐ.సి.ఏ.ఆర్. ఎస్సీ. సబ్ ప్లాన్‌లో భాగంగా వ్యవసాయ కళాశాల జీవ రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈపూరుపాలెం గ్రామంలో నిర్వహించబడిన మహిళా స్వయం ఉపాధి కల్పన నైపుణ్యాలపై శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆమె మహిళలను ఉద్దేశించి మాట్లా డుతూ హస్తకళలు అభ్యసించడం ద్వారా అనేక వ్యాపార సంబంధిత కళల పట్ల అవగాహన పెంచుకోవాలని, తాము నేర్చుకున్న విద్యలో నైపుణ్యాన్ని పెంపొందిం చుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకోవాలని కోరారు. ఈపూరుపాలెం గ్రామ సభ్యుడైన కార్యంపూడి సుబ్బారావు హ్యాండ్ పెయిం టింగ్ ను వేసే విధానాన్ని స్వీయ ప్రదర్శనగా చేసి చూపించారు. స్క్రీన్ ప్రింటింగ్ విధానాన్ని కార్యంపూడి శ్రీనివాస రావు మహిళలకు వివరించగా హ్యాండ్ పెయింటింగ్‌ను మహిళలు తమ స్వహస్తాలతో వేయడం ద్వారా శిక్షణ పొందారు. జీవ రసాయన శాస్త్ర విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ డా.యం. సంధ్య సమన్వయకర్తగా వ్యవహరిం చిన ఈ శిక్షణ కార్యక్రమంలో డా.కె.హేమ, డా.కె.సుశీల, డా.యం.సువ ర్ణలత, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యవసాయ వ్యర్థాల నిర్వహణపై శిక్షణ



బాపట్ల మేజర్‌న్యూస్: వ్యవసాయ వ్యర్థాలు పర్యావరణంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని, అది మానవాళి ఆరోగ్యంపై విపరీత ప్రభావాన్ని చూపుతుందని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. పి. ప్రసూన రాణి అన్నారు. కొండుభొట్లవారి పాలెం ఎస్సీ కాలనీలో వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో ఐ.సి.ఏ.ఆర్. ఎస్సీ సబ్ ప్లాన్ లో భాగంగా వ్యవసాయ వ్యర్థాల నిర్వహణపై జరిగిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ వ్యవసాయ వ్యర్థాల నిర్వహణ సక్రమంగా లేకపోతే నీటి కాలుష్యం, ఫలదీకరణం, జీవ వైవిధ్యం క్షీణత వంటి విపరీత పరిణామాలు సంభవిస్తాయన్నారు. అందుకే వాటిని వృధా చేయకుండా కంపోస్టుగానూ, పశువుల నైదిబ్బ గాను మార్చుకుంటే రైతులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. ఆర్థిక విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ డా.కె.సుశీల వ్యర్థాల నిర్వహణ ద్వారా సాగు ఖర్చును తగ్గించుకునే విధానా లను సూచించారు. సేద్య విభాగాధిపతి డా.కె.చంద్రశేఖర్ వివిధ కంపోస్టు విధానాలు, వేస్ట్ డీకంపోజ్, బయోచార్ విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల పశు వైద్యాధికారి డా.కె.విజయ్ ప్రకాష్, ఇతర బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద వర్గాలకు ఎంతో మేలు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వేమూరు మండలం చావలి గ్రామానికి చెందిన ముగ్గురు సోమరౌతు బసవేశ్వరరావు,మద్ద హేమలత,గుర్రం బ్రహ్మచారి,అబ్బన గూడవల్లి గ్రామానికి చెందిన ఇద్దరు శోభిల శ్రీనివాస రావు,బత్తుల నాగలక్ష్మిలు అనారోగ్యంతో ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్సలు చేఇంచుకున్నారు.చికిత్స కోసం అయిన బిల్లుల ను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో సోమరౌతు బసవేశ్వరరావు కు రూ 98,836 లు మద్ద హేమలత కు 35,227 లుగుర్రం బ్రహ్మచారి కి రూ 30,614 లు శోభిల శ్రీనివాస్‌కు రూ 37,112 లుబత్తుల నాగలక్ష్మికి రూ 22,900 లుమొత్తం రూ 2,24,689 లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని వారికి చెక్కుల రూపం లో మాజీ మంత్రి, శాసనసభ్యులు ఆనంద బాబు బుధవారం అందించారు.



## పాలీసెట్ ఈసెట్ ఎంసెట్ పరీక్షకు ఉచిత శిక్షణ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం లోని విలియంబుత్ జూనియర్ కళాశాలలో బుధవారం నుంచి పాలీసెట్ ,ఈసెట్ ,ఎంసెట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్స్ సంబంధించి ఉచిత శిక్షణ కేంద్రం ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి శ్యామ్ లివింగ్ స్టన్, కరస్పాండెంట్ మేజర్ టి శేఖర్ విద్యార్థులకు నోట్ బుక్స్‌లు అందించారు డి. జాన్సన్ విద్యార్థులకు మెటీరియల్స్ అందించారు. ఈ కోచింగ్ సెంటర్ ని నిర్వహిస్తున్న ఎం. ఆనంద్ మాట్లాడుతూ స్టూడెంట్స్ రోజు క్లాసులకి హాజరు అవుతూ క్రమశిక్షణతో నేర్చుకొని మంచి ర్యాంక్స్ సాధించాలని కోరారు.ఈ ఉచిత శిక్షణ కేంద్రం ను ప్రారంభించడానికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ సహాయం అందించి ప్రోత్సాహపరిచినందుకు ఎం.ఆనంద్ ధన్యవాదాలు తెలిపారు.

## డిజిటల్ రూంను ప్రారంభించిన దాత రాఘవేంద్రరావు




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామంలోని డీకే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆముదార్లంక గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త వేములపల్లి రాఘవేంద్రరావు ఆర్థిక సహకారంతో డిజిటల్ రూమును ఆధునికరించటం జరిగింది.ఆరూమును బుధవారం దాత రాఘవేంద్రరావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు వేములపల్లి వీరాంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మహబూబ్ సుభాని,పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షులు షేక్ దున్న శ్రీనివాసరావు,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి సురేష్ కుమార్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాఏతార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.డిజిటల్ రూమ్ ప్రారంభం సందర్భంగా ఆంగ్ల ఉపాధ్యాయులు వి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీలంకకు చెందిన ఉపాధ్యాయులు శరత్ జయరత్నే మరియు శ్రీలంక విద్యార్థులతో,పెసర్లంక పాఠశాల 9వ తరగతి విద్యార్థులు ఆన్లైన్లో సంభాషించారు.

## స్కౌట్స్ మాస్టారు సేవలు చిరస్మరణీయం



బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల ప్రాంతంలో స్కౌట్ ఉద్యమాన్ని బలోపేతం చేసిన వారిలో కేఎల్ నరసింహారావు అగ్రగణ్యులు అని తెలియజేశారు ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి, స్కౌట్స్ బాపట్ల లోకల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ పి.సి. సాయిబాబు. నరసింహారావు సంస్మరణ సభ బుధవారం స్థానిక స్కౌట్స్ కార్యాలయంలో జరిగింది. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సాయి బాబా మాట్లాడుతూ బాపట్ల ప్రాంతంలో స్కౌట్ ఉద్యమాన్ని బలోపేతం చేసిన వారిలో కేఎల్ నరసింహారావు అగ్రగన్యుడని, స్కౌట్స్, గైడ్స్ సంస్థకు స్వంత భవనాన్ని నిర్మింప జేసి, దానిని పటిష్టపరిచారు. అనేక పాఠశాలల్లో స్కౌట్స్ శాఖలను ప్రారంభింప జేసి, ఉద్యమాన్ని విస్తృత పరిచారు. ఆయన సేవలు నిరుపమానమైనవి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పురపాలక ఉన్నత పాఠశాల హెచ్ ఎం బి. రాజశ్రీ, స్కౌట్స్ ఉపాధ్యాయులు కత్తి శ్రీనివాసరావు, గైడ్స్ ఉపాధ్యాయలు ఆడే బుజ్జి, ఎం గోపాలకృష్ణ మూర్తి, స్కౌట్ విద్యార్థులు పాల్గొన్నారు.


















# నేను మాట నిలబెట్టుకున్నా..





కనిగిరి, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పిన పి4 విధానానికి రిలయన్స్ సిబిజి ప్లాంట్స్ నాంది కాబోతున్నాయి, పేదరికం లేకుండా చేయడంలో ఇదొక ముఖ్యమైన అడుగు కాబోతోందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. కనిగిరి నియోజకవర్గం పిసిపల్లి మండలం దివాకరపురంలో రిలయన్స్ సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంటుకు మంత్రి లోకేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఎటువంటి నీటివసతి లేని మెట్టప్రాంతంలోని రైతులకు ఈ ప్లాంట్స్ ద్వారా పెద్ద ఎత్తున మేలు జరుగుతుంది. నైపర్ గడ్డితో గ్యాస్ తయారు చేయబోతున్నారు. ప్రభుత్వ భూములకు 15 వేలు, రైతుల భూములకు 31 వేలు కౌలు కూడా ఇవ్వబోతున్నారు. రైతులే గడ్డి పెంచి ఇస్తే టన్నుకు నిర్ణీత ధర చెల్లిస్తారు. రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేసే సిబిజి ప్లాంట్లన్నీ పూర్తిస్థాయిలో పనిచేస్తే ఏటా 110 లక్షల మెట్రిక్ టన్నుల ఆర్గానిక్ ఎరువు కూడా తయారు అవుతుంది. ఈ ప్లాంట్ల ద్వారా గ్రామీణ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు రాబోతున్నాయి. నేను ప్రకాశం జిల్లా వచ్చిన ప్రతీ సారి మీరు చూపించే ప్రేమ, ఆప్యాయత నేను మర్చిపోలేను. ప్రకాశం జిల్లాలో పేదరికం లేకుండా చెయ్యడమే మా లక్ష్యం. రానున్న అయిదేళ్లలో ఆ లక్ష్యాన్ని సాధించి తీరుతాం.

## నా గుండెల్లో ప్రకాశం జిల్లా

ఉమ్మడి ప్రకాశం జిల్లా అంటే నాకు మొదట గుర్తొచ్చేది పౌరుషం, ప్రేమ, ఇక్కడి ప్రజలకు పౌరుషం ఎక్కువే, ప్రేమ ఎక్కువే. ప్రకాశం జిల్లా ప్రజలకు టిడిపి అన్నా, చంద్రబాబు అన్నా ఎనలేని ప్రేమ. 2019లో ఎదురుగాలి ఉన్నా టిడిపిని నాలుగు సీట్లలో గెలిపించారు. 2024లో 10 సీట్లలో టిడిపి అభ్యర్థులకు ఘనవిజయాన్ని చేకూర్చారు. యువగళం పాదయాత్ర చేసినప్పుడు ఇక్కడ ప్రజల కష్టాలు చూశాను. ప్రకాశం జిల్లాలో యువగళం ఒక ప్రభంజనంగా మారింది. నేను ఆ రోజే చెప్పా, మీరు చూపించిన ప్రేమకు రెండింతలు తిరిగి ఇస్తానని, ప్రకాశం జిల్లా నా గుండెల్లో ఉంటుంది. 2014లో రాష్ట్ర విభజన జరిగింది. కట్టు బట్టలతో మనం ప్రయాణం ప్రారంభించాం. అందరి ఆమోదంతో అమరావతిని రాజధానిగా ప్రకటించాం. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ ఎజెండాగా పనిచేసాం. అనంతపురంను ఆటోమొబైల్ హబ్ చేసాం, చిత్తూరు, కడపలో ఎలక్ట్రానిక్స్ తయారీ కంపెనీలు తీసుకొచ్చాం. కర్నూలుకు రెన్యూవబుల్ ఎనర్జీ కంపెనీలు తీసుకొచ్చాం. ప్రకాశం జిల్లాకు అతిపెద్ద పేపర్ మిల్ తీసుకొస్తే ఆ కంపెనీని గత ప్రభుత్వం రానివ్వలేదు. ఉభయగోదావరి జిల్లాలను ఆక్వా రంగంలో నంబర్ 1గా నిలబెట్టాం. ఉత్తరాంధ్ర ను ఐటి, ఫార్మా హబ్ గా తయారు చేసాం.

## త్వరలో కనిగిరి ట్రిపుల్ ఐటికి శంకుస్థాపన

ప్రకాశం జిల్లాలో ఎప్పుడు వచ్చినా నా పాదయాత్ర గుర్తొస్తుంది, నాపై చూపిన ప్రేమ, అభిమానం ఎప్పుడూ మర్చిపోను. కనిగిరిలో ట్రిపుల్ ఐటికి త్వరలోనే శంకుస్థాపన చేస్తా. కనిగిరి రైల్వే ప్రాజెక్టుకు ఏప్రిల్ లో అవసరమైన నిధులిస్తాం, ఆగస్టులో సిఎంను రప్పించి రైల్వేప్రాజెక్టు పనులు ప్రారంభిస్తాం. మిగిలి పోయిన వెలుగొండ పనులు పూర్తిచేసి చివరి ఎకరాకు సైతం సాగునీరు అందిస్తాం, తాగునీటి శాఖ మంత్రి, నా సోదరుడు పవనన్న. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఆగిపోయిన జల్ జీవన్ మిషన్ పనులను ప్రారంభించారు, రాబోయే రోజుల్లో ప్రతిగడపకు తాగునీరు అందిస్తాం. వైకాపా నాయకుల దుష్ప్రచారం చూస్తుంటే జాలివేస్తోంది, వారు చేయరు, చేసేవాళ్లను చేయనీయరు. బయోగ్యాస్ ప్లాంటుపై అపోహలు సృష్టిస్తున్నారు. అనవసరంగా అడ్డుపడితే ఎర్రబుక్ లోకి ఎక్కుతారు. నేను మంచి పనిచేయడానికి వచ్చా. అధికారంలోకి వచ్చిన 10నెలల్లోనే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుతో ప్రకాశం జిల్లాకు వచ్చా. తప్పుడు ప్రచారం చేస్తే ఎవరినీ వదిలిపెట్టను. ఆనాడు బిసి గర్జన పేరుతో మేం ప్రకాశం జిల్లాలో కార్యక్రమం పెడితే ఉదయభాను యాంకర్ గా వచ్చారు. ఆనాడు బిసి సోదరులపై దాడులను నిలదీశాం. ఉదయభానును ట్రోల్ చేశారు. బిసి నేతలపై దొంగ కేసులు పెట్టారు, నాపై కూడా 23కేసులు పెట్టారు. తగ్గేదే లేదని చెప్పాను. 94శాతం సీట్లతో మీరు మమ్మల్ని గెలిపించారు, మీకు అండగా నిలుస్తాం.

కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కనిగిరి ప్రాంతంలో సీబీజీ ప్లాంట్‌ను పెట్టాలని రిలయన్స్ సంస్థను మంత్రి లోకేష్ కోరారు. అడక్కుండానే మాకు వరం ఇచ్చారు. లోకేష్ కాబోయే ముఖ్యమంత్రి. ఇలాంటి సంబరం చేసుకుంటామని ఊహించలేదు. యువగళం పాదయాత్రలో ప్రజలు విశేష ఆదరణ చూపారు. దానిని గుర్తుపెట్టుకుని సీబీజీ ప్లాంట్‌ను మా ప్రాంతానికి తీసుకు వచ్చినందుకు ధన్యవాదాలు. రిలయన్స్ వారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు. ఈ వెనుకబడిన ప్రాంతాన్ని గుర్తుపెట్టుకోవాలని కోరుతున్నా.

రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయినందుకు సంతోషంగా ఉంది. ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయడం గౌరవంగా భావిస్తున్నాం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో ముందుకెళ్తోంది. ఏపీ ఉజ్వల భవిష్యత్ కోసం మంత్రి నారా లోకేష్ గారు కృషిచేస్తున్నారు. గ్యాస్ ఉత్పత్తి కోసం కాకినాడలో ఇటీవల రిలయన్స్ సంస్థ రూ.40 వేల కోట్ల పెట్టుబడి పెట్టడం జరిగింది. దేశ ఇంధన భద్రత కోసం సీబీజీ ప్లాంట్ల నిర్మాణం మరో ముందడుగు. ఏపీ వ్యాప్తంగా 500 సీబీజీ ప్లాంట్లను నెలకొల్పుతాం.

రిలయన్స్ బయో ఎనర్జీ సీఈవో హరీంద్ర కే.త్రిపాఠి మాట్లాడుతూ ఇది మనందరం గర్వించాల్సిన విషయం. బయో ఫ్యూయల్ ఎకానమీలో ఇదొక మైలురాయిగా నిలుస్తుంది. గత పదేళ్లలో బయో ఫ్యూయల్ మార్కెట్ శరవేగంగా వృద్ధి చెందుతోంది. ఇప్పుడు 25 లక్షల కోట్లకు చేరుకుంది. గుజరాత్ తర్వాత ఏపీలోనే రిలయన్స్ అత్యధికంగా లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టడం పెట్టడం జరుగుతోంది. ఏపీలో పారిశ్రామిక అనుకూల వాతవారణం ఉంది. వచ్చే 2 ఏళ్లలో ఈ ప్రాంత రూపురేఖలు మారనున్నాయి. ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, ఆనం రాంనారాయణ రెడ్డి, డోలా బాల వీరాంజనేయ స్వామి, చీఫ్ సెక్రటరీ విజయానంద్, ప్రకాశంజిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ట్రాన్స్ కో ఎండి కీర్తి చేకూరి, ఎమ్మెల్యేలు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, కందుల నారాయణరెడ్డి, బిఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, ఎంఎం కొండయ్య, ఏలూరి సాంబశివరావు, కాకర్ల సురేష్, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్, అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, యర్రగొండపాలెం ఇన్ ఛార్జి ఎరిక్షన్ బాబు, దర్శి ఇన్ ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ పిఎంఎస్ ప్రసాద్, ఆర్ఐఎల్ మెంటర్ పీవీఎల్ మాధవరావు, రిలయన్స్ బయో ఎనర్జీ సీఈఓ హరీంద్ర కే. త్రిపాఠి, నెడ్ క్యాప్ విసి అండ్ ఎండి కమలాకర్ బాబు, సర్పంచ్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.
















## క్రికెట్ టోర్నమెంట్‌ను వీక్షించిన కదిరి పార్ధసారధి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా జరుగుతున్న 22వ ఆర్‌సిసి క్రికెట్ టోర్నమెంట్‌ని బుధవారం కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి వీక్షించారు. ఈ సందర్భంగా కదిరిపార్థసారథి మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సహజమని క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని దూరప్రాంత క్రీడాకారులకు వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కెవియన్‌ఎల్ ప్లస్ కళాశాల ఛైర్మెన్ ఇరగని చలపతి రావు, మాజీ ఎంపీటీసీ మునగల నారాయణరెడ్డి, నున్నా నారాయణ, ఓబులేసు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన ఉద్యోగులు



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె  ఆర్టీసీ బస్సు డిపో ముందు నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు,ఆర్టీసీ కార్మికులు ఎర్ర రిబ్బన్లు దరించి  నిరసన వ్యక్తం చేశారు . రాష్ట్ర ఎన్‌ఎంయు కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం రేపల్లె డిపో గ్యారేజీ గేటు ముందు నిరసన వ్యక్తం చేశారు. డిపో నేషనల్ మజ్దూర్ యూనియన్ కార్యదర్శి ఎన్.వి.సాగర్ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరసన తెలుపుతూ నినాదాలు చేశారు.  ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ 1/2019 సర్క్యులర్‌ని అమలు చేయాలని సస్పెన్షన్లు తొలగింపు లేకుండా సర్కులర్ అమలు చేయాలని కోరారు. వెంటనే పదోన్నతులు చేపట్టాలని ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వం లేదా సంస్థ ద్వారానే కొనాలని నైట్ అవుట్ అలవెన్స్ 150 నుంచి 400 రూపాయలు వరకు పెంచాలని, ప్రభుత్వాన్ని ఆర్టీసీ ఉద్యోగులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ యూనియన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు సలహా సమావేశం

దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలోని చౌటపాలెం రోడ్డులోని సీయోను ప్రార్ధన మందిరంలో ఆలిండియా క్రిస్టియన్ చర్చ్ కౌన్సిల్ ప్రత్యేక సలహా సమావేశం గురువారం జరుగుతుందని పాస్టర్ ఆదాము తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు పాల్గొనలని సంఘ కాపరి ఆదాం కోరారు. ఈ సలహా సమావేశ కూడికకు పాస్టర్లు సేవకులు అన్ని సంఘాలు, సంఘాల నాయకులు దళిత సంఘాల నాయకులు క్రైస్తవ సహోదరి సహోదరులు పాల్గొనాలని ఆయన కోరారు.

## వృద్ధులకు అన్నదానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అనుమలవీడు గ్రామ వాస్తవ్యులు అంబవరం వెంకట సుబ్బారెడ్డి పీఈటీ రిటైర్డ్ నాలుగవ జ్ఞాపకార్థం సందర్భంగా  కుమారుడు అంబవరం శ్రీనివాస్ రెడ్డి (కాంట్రాక్టర్) ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం తాలూకా కేంద్రంలోని సంజీవిని అనాధ వృద్ధాశ్రమం సంజీవిని గురుకుల ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ వృద్ధులకు, విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనుమలవీడు మల్లికార్జున రెడ్డి రమణారెడ్డి పాల్గొన్నారు. అంబవరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సంజీవిని అనాధ వృద్ధాశ్రమానికి మా వంతు సహాయం ఎల్లవేళలా మేము తోడుగా ఉంటామని తెలియపరిచారు.

# మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో వేగేశన



బాపట్ల, మేజర్‌న్యూస్: మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమం బాపట్ల పట్టణంలోని 1వ వార్డులో పర్యటించి, ప్రజల దైనందిన సమస్యలను నేరుగా పరిశీలించారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ సందర్భంగా ఆయన అర్హత కలిగిన వారికి తక్షణమే పెన్షన్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. పెం డింగ్ ఉన్న అర్జీల పై ప్రత్యేక దృష్టి సారించి, పంపిణీకి వేగం చేకూర్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మురుగు నీటి కాలువలు, డ్రైనేజీ వ్యవస్థ లో కాలువలు నిండిపోయి సురక్షితంగా ప్రవహించని ప్రాంతాల్లో తక్షణ స్పందనతో శుభ్రపరిచే పనులకు ఆదేశాలిచ్చారు. డ్రైనేజీ సమస్యలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతు న్నందున వెంటనే పరిష్కరించాలని అధికారులకు స్పష్టంగా తెలిపారు. చిరకాలంగా శ్రమిస్తున్న వార్డు రహదారుల సమస్యను గుర్తించి, వెంటనే మరమ్మతులు చేపట్టేందుకు సంబంధిత శాఖను ఆదేశించారు. గునివిని గోపాల కృష్ణ రెడ్డి పక్షవాతం వచ్చి బాద పడుతన్న భాదితున్ని పరామర్శించి వేగేశన ఫౌండేషన్ ద్వారా రూ. 10,000/- (పదివేల రూపాయలు) ఆర్థిక సాహాయం చేసి వారికి పెన్షన్ ఇప్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, మార్కెట్ యాడ్ ఛైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మందపాటి ఆంధ్రెయ, సోమాల ప్రసాద్, బీరం మరియమ్మ, చెన్నుపాటి హైమావతి, రమాదేవి, నజ్మ, వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు.

# పాపను దత్తత తీసుకున్న ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల, మేజర్‌న్యూస్: చిన్నా భిన్నమైన ఆ కుటుంబంలో ఐదేళ్ల చిన్నారి పరిస్థితిని చూసి చలించి పోయారు బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ. ఈ పాపను తాను దత్తత తీసుకుంటే ఎలా ఉంటుందనే విషయాన్ని ఆవిష్కృతం చేసి అక్కడికక్కడే తన ఆలోచనను అమలు చేసేశారు. ఈ రోజు నుండి ఈ పాప మొత్తం బాధ్యత తాను తీసుకుం టానని వెల్లడించారు. మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా బుధవారం బాపట్ల పట్టణంలోని ఒకటో వార్డు బేతని కాలనీలో పర్యటించిన నరేంద్ర వర్మ ఓ కుటుంబాన్ని పలకరించిన నేపథ్యంలో ఆ చిన్నారి కుటుంబ పరిస్థితి పై స్పందించారు. ఆ చిన్నారికి కొండంత అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. చాలాసేపు ఆ పాపతో ముచ్చటించారు. ఆ పాపతో మాట్లాడించారు.ఆ పాప కుటుంబ పరిస్థితి విన్న తర్వాత నరేంద్ర వర్మ ఆవేదన చెందారు. ఐదేళ్ల మేఘ శ్రీ తోపాటు మరో ఆరేళ్ల అన్నయ్య నాయనమ్మ సమక్షంలో ఉంటున్నారు. ఈ ఇద్దరు పిల్లల్ని కన్నతల్లి సత్తెనపల్లిలో అమ్మేసింది. విషయం తెలిసిన నాయనమ్మ అక్కడికి వెళ్లి పిల్లల్ని విడిపించుకుంది. ఇది జరిగిన తర్వాత ఆ కన్న తల్లి పిల్లల్ని వదిలించుకొని వెళ్ళిపో యింది. తీవ్రమైన ఇబ్బందుల్లో ఆర్థిక పరిస్థితి సతమతమవుతున్న తరుణంలో నరేంద్ర వర్మ తీసుకున్న నిర్ణయంతో ఇప్పుడు ఆ కుటుం బంలో సంతోషం వ్యక్తం అవుతుంది. చిన్నారి మేఘ శ్రీకి ఇప్పుడు కొండంత అండ లభించింది. జీవితానికి భద్రత లభించిందని సమీప బంధువులు, ఆ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యే నిర్ణయం పై వర్షం వ్యక్తం చేశారు.

# 30 శాతం ఐఆర్‌ని వెంటనే ప్రకటించాలి: ఫ్యాప్టో జిల్లా శాఖ



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు బుధవారం బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బాపట్ల జిల్లా ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ కే పిచ్చయ్య అధ్యక్షతన ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా పిచ్చయ్య మాట్లాడుతూ నూతన ప్రభుత్వం వచ్చి 9 నెలలు గడిచినా నేటి వరకు ఉద్యోగ ఉపాధ్యాయులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న 12వ పిఆర్సిని, ఐ ఆర్ ను ప్రకటించకపోవడం శోచనీయమని అన్నారు. రాష్ట్ర నాయకులు సయ్యద్ చాంద్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే 30% ఐ ఆర్ ను ప్రకటించాలని, ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు మాధ్యమాన్ని సమాంతరంగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫ్యాప్టో కో ఛైర్మన్ కె.వినయ్ కుమార్ మాట్లాడుతూ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు జీవో నెంబర్ 57 ద్వారా పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరో కో ఛైర్మన్ అమర్నాథ్ మాట్లాడుతూ చనిపో యిన ఉపాధ్యాయుల పిల్లలకు ఇంతవరకు కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం దురదృష్టకరమని వెం టనే ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. డిప్యూటీ సెక్రటరీ జనరల్ డి నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం సిపిఎస్ ఉద్యమంలో ఉపాధ్యాయులపై పెట్టిన పోలీస్ కేసులను వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కో ఛైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిపిఎస్ జిపిఎస్ విధానాలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించక పోతే ఫ్యాప్టో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరి ష్కారంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వా న్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు పీ.డీ సోషలిజం, బడుగు శ్రీనివాసరావు, అడు గుల శ్రీనివాసరావు, ఫ్యాప్టో సభ్య సంఘాల నాయకులు ఉదయ శంకర్, తేలప్రోలు శ్రీనివాసరావు, విజయ బాబు,జె.శ్రీనివాసరావు, సుభాని, నాగరాజు జిల్లా నలు మూలల నుంచి సుమారు వందమంది కార్యకర్తలు హాజరయ్యారు. నిరసన అనంతరం జిల్లా కలెక్టర్ కి విజ్ఞాపన పత్రాన్ని అందించారు.

# ఎమ్మెల్యే కొండయ్యకు సెయింట్ ఆన్స్ కాలేజీ సాదర స్వాగతం



వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ సిఇసి డిపార్ట్మెంట్ ఫస్ట్ సమయక్ కి ముఖ్య అతిథిగా విచ్చేసిన చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య కాలేజీ యాజమాన్యం, విద్యార్థులు ఎమ్మెల్యే మాలకొండయ్యకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ అందరిని ఇలా చూస్తుంటే నాకు విద్యార్థి దశ గుర్తుకొచ్చిందని, ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించి నందుకు కళాశాల యాజమాన్యానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. విద్య అనేది పురోగతి, అభివృద్ధికి మూల స్తంభం, అది మన దేశ భవిష్యత్తును రూపొందించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడలు కలలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర సామాజిక కార్యక్రమాల్లో కూడా చురుగ్గా పాల్గొన్నందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నాను, విద్యార్థుల భవిష్యత్తు కొరకు అంకితభావంతో కృషి చేసిన ఉపాధ్యాయులు, సిబ్బందిని అభినందిస్తున్నాను. చీరాల ప్రాంతంలో విద్యాభివృద్ధి చెందడం కొరకు ప్రణాళిక సిద్ధం చేశానని అన్నారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## బోరు వేసి నీటి సమస్య తీర్చిన సర్పంచ్

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని చాపల మడుగు పంచాయితీ సీ కొత్తపల్లి గ్రామంలో నీటి సమస్య అధికంగా ఉందటంతో యర్రగొండపాలెం నియోజకవర్గం ఎమ్మెల్యే తాటి పర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు చాపల మడుగు సర్పంచ్ సత్తి రెడ్డి తన సొంత నిధులతో డీప్ బోర్ వేయించి తాగునీటి సమస్యను పరిష్కరించారు. తమకు తాగునీటి సదుపాయం కల్పించాలని ఇటీవల సీ.కొత్తపల్లి గ్రామస్థులు ఎమ్యెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ దృష్టికి తీసుకెళ్లగా, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని సీ.కొత్తపల్లి గ్రామంలో తాగునీటి సదుపాయం కల్పించేందుకు చాపల మడుగు సర్పంచ్ సత్తిరెడ్డితో మాట్లాడి బోరు వేయించారు. దీంతో గ్రామస్థుల ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌కి, చాపల మడుగు సర్పంచ్ సత్తిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్యెల్యే, సర్పంచ్ సత్తి రెడ్డి చేసిన ఉపకారం ఎన్నడూ మరువలేనిదని వారు అన్నారు. కార్యక్రమంలో గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షలు తేదీ ప్రకటించాలి

- డివైఎఫ్ఐ డిమాండ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నదని పరీక్షల తేదీ ప్రకటించకుంటే నిరుద్యోగుల పక్షాన డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఛలో విజయవాడకి పిలుపునిస్తామని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు కె.బాబు తెలిపారు. కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షల తేదీ ప్రకటించాలని కోరుతూ స్థానిక ఎల్‌బిజి భవనం డివైఎఫ్ఐ ఆఫీసులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కానిస్టేబుల్ అభ్యర్థుల పట్ల కూటమి ప్రభుత్వం నిరక్ష్యంగా వ్యవహరిస్తుందని అభ్యర్థులకు అరచేయిలో వైకుంఠం చూపిస్తుందని అన్నారు. తక్షణమే సుప్రీంకోర్టులో ఉన్న కేసులు పరిష్కరించి పాత పద్ధతిలో రిజర్వేషన్ నిర్వహించి కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షల తేదీని ప్రకటించాలని లేకుంటే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేసి ఛలో విజయవాడ సైతం పిలుపునిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పి.కిరణ్, నగర సహాయ కార్యదర్శి పి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వీరాంజనేయ స్వామి తిరునాళ్ల





దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని శామం తాపూడి గ్రామంలో శ్రీ వీరంజనేయ స్వామి తిరునాళ్లను భక్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ వీరంజనేయ స్వామి 25వ వార్షికోత్సవ తిరునాళ్లను భక్తులు భక్తి శ్రద్దలతో బుధవారం నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఉదయాన్నే పొంగళ్ళు పెట్టి స్వామి వారికి నై వేద్యం చెల్లించారు. తిరునాళ్ల సందర్భంగా గ్రామస్తులు రెండు విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేశారు. తిరునాళ్ల సందర్భంగా దేవాలయం ను విద్యుత్ దీపాలతో శోభాయ మానంగా అలకరించారు.

## ఏపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ స్వర్ణ గీతకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు రసూల్



పొదిలి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ నెంబర్ గా ప్రమాణస్వీకారం చేసిన డాక్టర్ స్వర్ణ గీతను బుధవారం స్థానిక గీత నర్సింగ్ హెూమ్ లో జిల్లా తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు రసూల్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం స్వర్ణగీతాకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించరు.

## యాదవ కార్పొరేషన్ చైర్మన్‌కు ప్రత్యేక అభినందనలు

### పాశం సూరిబాబు, పిన్నిక రమేష్



తాళ్లూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన నామినేటెడ్ పదవిలో మొదటి వరుసలో ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మన్‌గా జి.నరసింహారావు యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగినది. ఈ కార్యక్రమానికి తాళ్లూరు మండలం బిసి సెల్ అధ్యక్షులు పిన్నిక రమేష్, నాగంబోట్లపాలెం గ్రామ తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు పాశం సూరిబాబు పాల్గొని నరసింహారావు యాదవ్‌కి ప్రత్యేక అభినందనలు తెలియజేసి కార్పొరేషన్ ద్వారా యాదవుల అభివృద్ధికి సహకరించాలని కోరారని తెలిపారు.

## వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకించినందుకు జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: అవసరమైతే తాను ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కొనేందుకైనా జగన్ సిద్ధంగా ఉన్నారు. కానీ తన ప్రధానమైన ఓటు బ్యాంకు ముస్లిం, మైనారిటీ, ఎస్సీ, ఎస్టీలకు నష్టం జరుగుతుంటే చూస్తూ ఉండలేనని, ఈరోజు చెప్పకనే చెప్పారు. ధైర్యంగా తన ఎంపీల చేత వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయిస్తున్నారు. ముస్లింలు కొన్ని దశాబ్దాలుగా వైయస్, జగన్ పక్షాన నిలిచినందుకు జగన్ ఈరోజు కీలక సమయంలో ముస్లింలకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ న్యాయవాదిగా షేక్ షబ్బీర్ నియామకం



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా షేక్ షబ్బీర్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సరియా నుంచి బుధవారం ఆయన నియామక పత్రం అందుకున్నారు. తాను ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులయ్యేందుకు సహకరించిన మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, మండల, పట్టణ టిడిపి నాయకులకు షబ్బీర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ముస్లిం సమాజానికి కూటమి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి

**– కాంగ్రెస్ ఒంగోలు అసెంబ్లీ సమన్వయకర్త బి.ఆర్.గౌస్ –**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : గత కొన్ని నెలలుగా కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఈ రాష్ట్రంలో ఉన్న ముస్లిం ప్రజలు తీవ్రంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నప్పటికీ వాటిని పరిగణనలోకి తీసుకోకుండా, ఈరోజు పార్లమెంట్లో ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయం తీసుకోవడం పట్ల ముస్లింల మనోభావాలు ఘోరంగా దెబ్బతిన్నాయని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బి.ఆర్ గౌస్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి బాధ్యులైన వారందరూ ముస్లీం సమాజానికి క్షమాపణలు చెప్పాలని బుధవారం పత్రికా ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ముస్లింల పక్షపాతిగా ఉంటానని ముస్లింలకు న్యాయం చేస్తానని కల్లబొల్లి కబుర్లు చెప్పి ఈరోజు ముస్లింల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులోవక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశ పెడుతుంటే కనీస సవరణలు కూడా కోరకుండా బిల్లుకు బేషరతుగా తెలుగుదేశం పార్టీ మద్దతు ఇవ్వడం సిగ్గుమాలిన చర్య అని గౌస్ అన్నారు. ఇవే విధానాలు కొనసాగిస్తూ పోతే, గత ప్రభుత్వ హయాంలో బిజెపి ప్రవేశపెట్టిన ప్రతి బిల్లుకు మద్దతునిచ్చిన వైఎస్ఆర్సిపికి పట్టిన గతే మరల టిడిపికి పడుతుందని గౌస్ హెచ్చరించారు. ముస్లింలకు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను హరించడానికే వక్ఫ్ సవరణ బిల్లు అని ,ముస్లింల మనోభావాలు దెబ్బతీయడమే మోడీ అజెండా అని, మైనారిటీల ప్రయోజనాలను దెబ్బతీసే బిల్లుకు టీడీపీ, జనసేన మద్దతు తెలపడం దారుణం అని గౌస్ అన్నారు. ఈ చర్యతో తెలుగుదేశం పార్టీ సెక్యులర్ ముసుగు తొలిగింది అని గౌస్ అన్నారు.

## నూతన మార్కెట్‌యార్డు చైర్మన్‌ను సన్మానించిన ఆర్య వైశ్యులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌గా కూటమి ప్రభుత్వం ప్రకటించిన బైలడుగు బాలయ్యని కొప్పు వారి బజార్ జయ కృష్ణా ఎంటర్ ప్రైజెస్ షాప్‌లో శాలువాతో, పూల మాల వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, 6వ వార్డ్ కౌన్సిలర్ భర్త గర్రె సుబ్బారావు, సూరె రామచంద్రుడు, చీతిరాల రవి, మునగ నూరి సత్యనారాయణ, శివపురము మురళి, కొత్త నాగేశ్వర రావు, కాకుమాను శ్రీనివాసులు, గర్రె పుల్లయ్య, కొప్పరపు నాగేశ్వరరావు, గర్రె సత్యనారాయణ, మొదాల మల్లికార్జున, గాథంసెట్టి సుబ్బారావు, సూరే నాగేశ్వర రావు, ఆరవీటి చంద్ర శేఖర్, మిరియాల రమేష్, నూకల శ్రీనివాసులు, గర్రె వెంకటేశ్వర్లు, కొల్లి రంగ నాయకులు, చీతిరాల రామాంజనేయులు, ముప్పూరి వెంకటేశ్వర్లు, గర్రె శ్రీధర్, కొప్పరపు వేంకటేశ్వర్లు,రమణ తదితర ఆర్యవైశ్య నాయకులు పాల్గొని నూతన మార్కెట్ యార్డు చైర్మన్‌కు అభినందనలు తెలియ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా బైలాడుగు బాలయ్య మాట్లాడుతూ నామీద నమ్మకంతో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఈ బాధ్యతను ఇచ్చినందుకు ఈ పదవికి న్యాయం చేస్తానని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ, నన్ను ఇంతగా అభిమానంగా సన్మానించి న ఆర్య వైశ్యులకు ఎప్పటికీ అందుబాటులో ఉంటానని తన వంతు సహాయం ఉంటుందని తెలియచేశారు.

## ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులను అన్ని విధాలుగా ఆదుకోవాలి

**జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి**




పొదిలి, మేజర్‌న్యూస్:స్థానిక వుడ్‌కాంప్లెక్స్ ఏరియాలో పట్టణ కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు రాచర్ల శేఖర్ ఆచారి వర్క్ షాప్ వద్ద బుధవారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్ను పల్లి శ్రీనివాసచారి పాల్గొని మాట్లాడారు. కార్పెంటర్లు వుడ్ కాంప్లెక్స్ ఏర్పాటుపై అవగాహన కలిగించారు. ప్రభుత్వం కార్పెంటర్లకు వుడ్ కాంప్లెక్స్ ఏర్పాటుచేసి,రాయితీతో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు.50 సంవత్సరాలు నిండిన బీసీ కులాల చేతి వృత్తిదారులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని చెప్పారు. విశ్వబ్రాహ్మణ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేసి కార్పెంటర్లను ఆర్థికంగా ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఎంతైనా ఉందన్నారు. సమావేశంలో జిల్లాకార్యదర్శి పనిదపు సుధాకర్ ,జిల్లా యూత్ అధ్యక్షులు తోపాటి జనార్ధనా చారి,రాష్ట్ర నాయకులు పొన్నపల్లి బ్రహ్మానందం,రాచర్ల రాజశేఖర్ ,పట్టణ కార్పెంటర్ అధ్యక్షులు ఉప్పులూరి నారాయణస్వామి, రంగస్వామి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## సాయిప్రసన్న ప్రతిభకు నగదు ప్రోత్సాహం



కురిచేడు, మేజర్‌న్యూస్: ఇటీవల విడుదలైన నవోదయ విద్యాలయ సమితి పరీక్ష ఫలితాలలో సత్తా చాటి ప్రతిభను చూపి సీటు పొందిన కురిచేడు మండ లంలోని జడ్పిహెచ్‌యస్ బోధనంపాడు పాఠశాలకు చెందిన విద్యార్థి ముతుకూరి వెంకట సాయి ప్రసన్నకు, అదే పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయినిగా విధులు నిర్వహిస్తున్న వల్లూరు శివ కుమారి 1016రూపాయలు, నారపుశెట్టి ఆదినారాయణ రూ.1000లు, ఆ పాఠశాల లో విధులను నిర్వహిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులైన కడియం పాపారావు, అలాగే స్కూల్ కమిటీ చైర్మన్ పుల్లల చెరువు నాసరయ్య వారి చేతుల మీదుగా విద్యార్థి తల్లిదండ్రులకు నగదు ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కడియం పాపారావు మాట్లాడుతూ వెంకటసాయి ప్రసన్న ఉత్తమ ప్రతిభను చూపి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఆదర్శవంతంగా నిలిచాడని ప్రతి వ్యక్తి క్రమం తప్పకుండా క్రమశిక్షణతో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను పొందాలనే లక్ష్యంతో అడుగులు వేస్తే ఇలాంటి మంచి ఫలితాలు ఎక్కడుండేనా సాధించవచ్చు అని అన్నారు. అంతేగాక వారి ప్రతిభకు నగదు ప్రోత్సాహాన్ని అందించిన ఉపాధ్యాయులను అభినందించారు.




## మంత్రి నారా లోకేష్‌కు జ్ఞాపిక అందజేసిన శ్రీనివాసవర్మ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బుధవారం నియోజకవర్గ పరిధిలో పి.సి.పల్లె మండలంలోని దివాకర పురం సమీపంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అధ్వర్యంలో జరిగిన రిలయన్స్ కంప్రెస్టీడ్ బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణం భూమిపూజ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్రవిద్యాశాఖ మంత్రి,యువనేత, టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్‌కు మండలంలోని చింతపూడు గ్రామానికి చెందిన మండల టిడిపి నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త గుంటిమడుగు శ్రీనివాసవర్మ మంత్రి లోకేష్ బ్రాహ్మణి దంపతుల రంగవల్లిక ఫోటో చిత్రపటాన్ని అందజేశారు. అదేవిధంగా రిలయన్స్ సంస్థ డైరెక్టర్ ప్రసాద్‌కు అనంత్ అంబానీ దంపతుల ఫోటో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ పారిశ్రామికవేత్త శ్రీనివాసవర్మను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ వీర్రాజుకు అభినందనలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యులు, పెద్దలు సోము వీర్రాజుని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా సౌమ్యుడు, ముందు చూపు కలిగిన సోము వీర్రాజు ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలు మరింత బలోపేతమై ప్రజలకు మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు హాజరయ్యారు.

## ఏపి మెడికల్ కౌన్సిల్ నెంబర్ స్వర్ణ గీతకు శుభాకాంక్షలు తెలిపిన మువ్వల



పొదిలి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ నెంబర్ గా ప్రమాణస్వీకారం చేసిన డాక్టర్ స్వర్ణ గీతను బుధవారం స్థానిక గీత నర్సింగంలో బిజెపి సీనియర్ నాయకులు మువ్వల పార్థసారథి మర్యాద పూర్వకంగా కలిశారు.

అనంతరం స్వర్ణగీతాకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.









కనిగిరిలో సిబిజి ప్లాంట్ శంకుస్థాపనకు వచ్చిన మంత్రి నారా లోకేష్‌కు జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. హెలీప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛాలు అందజేసిన వారిలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, బి.ఎన్.విజయకుమార్, దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జెసి గోపాలకృష్ణ, ఎస్పీ ఏ.ఆర్.దామోదర్‌లు, నాయకులు, అధికారులు ఉన్నారు.

## పాపారావు అన్న కుశలమేనా..

### మాజీ ఎమెల్యేతో మంత్రి లోకేష్



దర్శి, మేజర్‌న్యూస్: పాపారావు అన్న కుశలమేనా అని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావును అప్యాయతగా పలకరించారు. కనిగిరి నియోజకవర్గం లోని దివాకరపల్లిలో సిబిజి ప్లాంట్ భూమిపూజలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. లోకేష్‌ను మాజీ ఎమెల్యే పాపారావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావును యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## టిడిపి కార్యాలయంలో 'ప్రజా దర్బార్'



చీరాల, మేజర్‌న్యూస్ : చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశానుసారం ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు ప్రజలు నుంచి పలు అర్జీలు స్వీకరించారు. ఇళ్ల స్థలాలకు 90 అర్జీలు, పెన్షన్ కొరకు 40 అర్జీలు మొత్తం 130 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో చీరాల పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం,వేటపాలెం మండలం మహిళా అధ్యక్షురాలు యర్ర శివ నాగ మల్లేశ్వరి, జనసేన నాయకులు కారంపూడి పద్మిని ఆర్కే నాయుడు అర్జీలు స్వీకరించారు.

# ఒంగోలులో ఇఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటుకు చర్యలేవి?

### పార్లమెంట్‌లో ఒంగోలు ఎంపి మాగుంట ప్రశ్న

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులో ఇఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కర్మాగారాలలో పనిచేస్తున్న పెక్కు ఉద్యోగ కార్మికుల కొరకు అన్ని వసతులతో ఇఎస్ఐ వైద్యశాలను ఒంగోలులో ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ ప్రణాళిక గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర



కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి సుశ్రి శోభ కరండ్లాజే వివరణ ఇచ్చారు. ఒంగోలు జిల్లా కేంద్రంలో 30పడకల ఇఎస్ఐ వైద్యశాల ఏర్పాటు చేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలను ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్‌కు పంపినదని, నిబంధనలు ప్రకారం, ప్రతిపాధించిన ప్రదేశంలో 30 పడకలు, 100 పడకల ఇ.ఎస్.ఐ వైద్యశాల ఏర్పాటుకు 25కిమీ వ్యాసార్ధంలో వరుసగా కనీసం 20,000, 50,000 ప్రస్తుత భీమా చేయబడిన జనాభా, ఇదు సంవత్సరాల తర్వాత భవిష్యత్ భీమా జనాభా కలిగివుండాలని తెలిపారు. ప్రస్తుతం 25 కి.మీ వ్యాసార్ధంలో భీమా చేయబడిన ఒంగోలు జనాభా 27,263 ఉందని, ఐదు సంవత్సరాల తర్వాత భవిష్యత్ భీమా జనాభా 38,234 ఉంటుందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

# దర్శిలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

### గొట్టిపాటి లక్ష్మీ వినతికి సానుకూలంగా స్పందించిన లోకేష్

దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని కురిచేడు ప్రాంతంలో సి.బి.జి ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని, ప్లాంట్ ఏర్పాటుతో యువత కు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరుకుతాయాని దీనితో వలసలు నివారించవచ్చునని మంత్రి నారా లోకేష్ దృష్టికి దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తీసుకెళ్లారు. కనిగిరి నియోజకవర్గంలోని దివాకరపల్లిలో బుధ వారం సిబిజి ప్లాంట్ భూమి పూజ కార్యక్రమంలో ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొనగా దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా దర్శిలో అన్నా క్యాంటీన్ కు 61 లక్షలు నిధులు మంజూరు చేస్తూ నగర కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేయడం పట్ల డాక్టర్ లక్ష్మి లోకేష్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దర్శిలో అన్నా క్యాంటీన్ కోసం డాక్టర్ లక్ష్మి అనేకసార్లు ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణతో అనేక సార్లు కలిసి కోరానన్నారు. ఈ మేరకు అన్నక్యాంటీన్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయడం ఆమెకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అదేవిధంగా దర్శి నియోజకవర్గం కురిచేడు ప్రాంతంలో సిపిజి ప్లాంట్‌ను కూడా మంజూరు చేయాలని ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి నారా లోకేష్‌ని, విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌ని కోరగా అందుకు సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు. కూటమి ప్రభుత్వంలో 10నెలల్లో ప్రజలకు కనీస అవసరాలు తీర్చే లక్ష్యంగా దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి



ప్రాంతంగా మార్చేందుకు మన పెద్దలు లోకేష్ ఇస్తున్న సంపూర్ణ సహకారానికి ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రులు డోల బాల వీరాంజనేయ స్వామి, జిల్లాలోని శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, వివిధ నియోజకవర్గాలు ఇన్చార్జులు, కార్పొరేషన్ చైర్మన్‌లు, జిల్లా పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ, జిల్లా కలెక్టర్, అధికారులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతంపై ధన్యవాదాలు: ఎమ్మెల్యే ఏలూరి

చినగంజాం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల సేవలో కార్యక్రమంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా చిన్నగంజాం మండలం పెద్దగంజాం పంచాయతీ పరిధిలోని కొత్త గొల్లపాలెంలో సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ పేదల సేవలో భాగంగా పెన్షన్ల పంపిణీ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ చూపి పర్చూరు నియోజకవర్గంపై వరాల జల్లు కురిపించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కుటుంబ పెద్దగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా తొలిసారి పర్చూరు నియోజకవర్గంలో అధినేత చంద్రన్న పర్యటనను క్రమశిక్షణతో విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్య



వాదాలు తెలిపారు. అలాగే పి4 కార్యక్రమంలో భాగంగా అధినేత పిలుపుతో కదలి వచ్చిన బంగారు కుటుంబం, మార్గదర్శలకు, పర్యటనను ఎక్కడా కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేసిన జిల్లా అధికారులు, పోలీస్ శాఖకు ఎమ్మెల్యే ఏలూరి ధన్యవాదాలు తెలిపారు.



## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు చీమకుర్తి విద్యార్థులు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి గెలాక్సీ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారులు రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు గెలాక్సీ స్పోర్ట్స్ క్లబ్ హాకీ కోచ్ కురిచేటి వెంకట్ తెలిపారు ఎంపికైన క్రీడాకారులు ఏ.సూర్యతేజ, జి .వెంకట సుకుమార్ ఈనెల 6 తేదీ నుండి 9వ తేదీ వరకుశ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ హాకీ టోర్నమెంట్లో పాల్గొంటారని తెలిపారు

# స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పోలీసుస్టేషన్ ను బుధవారం జిల్లాఎస్పీ ఏ.ఆర్.దామోదర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ముందుగా పోలీసు స్టేషన్ ఆవరణను పోలీసుసిబ్బంది నివాసముంటున్న క్వార్టర్సును పరిశీలించారు. అనంతరం పోలీసుస్టేషన్ లో రికార్డులు తనిఖీచేసి కేసుల వివరాలను నేరనివారణకు తీసుకుంటున్న చర్యలు శాంతిభద్రతల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీసు స్టేషన్ నందు కేసుల దర్యాప్తుచేసి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా కృషిచేయాలని అదే విధంగా మహిళల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని మహిళలు,పిల్లలపై జరిగే



అకృత్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈసందర్భంగా స్టేషనులో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు విధులపై పలు సూచనలు చేస్తూ రాత్రివేళల్లో గస్తీ విధులు నిర్వహించి పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని రోడ్డుభద్రత, హెల్మెట్ ధరించడం ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని అదేవిధంగా గ్రామాల్లో సిసిటివి లు ఏర్పాటు, శక్తియాప్,సైబర్ క్రైమ్, డయల్ 112 వినియోగంపై ప్రజలకు ముఖ్యంగా విద్యార్థులకు అవగాహన కల్పించాలని స్టేషనుకు వచ్చు పిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి సత్వర న్యాయం జరిగేలా చూసి పోలీసుశాఖకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ ఏ.ఆర్.దామోదర్, కనిగిరి డియస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, యస్‌బి సిఐ రాఘవేంద్ర, పామూరు సిఐ భీమానాయక్,యస్ఐ సుమన్, సిబ్బంది ఉన్నారు.



## శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలపై అన్నా సన్నాహక సమావేశం


మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలో పౌరాణిక,చారిత్రక నేపథ్యం కలిగిన దేవస్థానం, ఇక్కడి ప్రజల ఆరాధ్యదైవం మార్కాపురం శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 12 నుంచి వైభవంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా మార్కాపురం పట్టణంలో ఉత్సవాల్లో భాగంగా వైఎస్సార్సీపీ తరపున సేవా కార్యక్రమాల నిర్వహణకు వీలుగా పార్టీ కార్యాలయంలో నాయకులతో గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం వైస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు బుధవారంనాడు సన్నాహక సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలు క్రమశిక్షణతో, స్వామి వారి పట్ల భక్తిశ్రద్ధలతో, భక్తులు, ఉత్సవాలకు హాజరయ్యే ప్రజానీకానికి సేవలు అందించే పనిలో నిమగ్నం కావాలని సూచించారు. సమావేశంలో మార్కాపురం టౌన్, మార్కాపురం మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనార్ధన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చౌటూరి, తిరువీధుల



బాపట్ల, మేజర్‌న్యూస్: మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ మాజీ ఎమ్మెల్సీ బి. డి. జనార్ధన్ జన్మదిన సందర్బంగా మాజీ డిఐజి చౌటూరి వెంకటేశ్వర్లు, టీడీపీ రాష్ట్ర నాయకులు, ప్రెసిడెంట్ యానాది హక్కుల పోరాట సమితి తిరువీధుల శంకర్ ప్రసాద్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ నయుబ్ రసూల్ కలసి శాలువా, పుష్ప గుచ్ఛంతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ డిఐజి చౌటురి వెంకటేశ్వర్లు యానాది కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయాలని, ఎస్టీ కమిషన్ చైర్మన్ యానాదులకు కేటాయించాలని జనార్ధన్ కు విజ్ఞప్తి చేశారు.

## రాజకీయ నాయకులకు గుణపాఠం చెబుతాం: మిరియం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కరేడు గ్రామ పంచాయితీ పరిధిలో సోలా ర్ కంపెనీ కోసం 8 వేల ఎకరాలకు పైన భూమిని కేటాయిస్తూ ప్రభు త్వం జీవో తీసుకురావటం దారుణ మని తెలిసికూడా ప్రజల పక్షాన నిలబడకుండా సోలార్ కంపెనీకి అండగా వున్న అన్ని రాజకీయ పార్టీల నాయకులకు రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెబుతామని కరేడు మాజీ ఎంపీటీసీ సభ్యుడు మిరియం శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటన తెలిపారు. రాజకీయ పార్టీ నా యకులు ఎన్నికల సమయంలో ఇంటింటికి తిరిగి ఓట్లు అడిగిన నాయకులు నేడు మా గ్రామ ప్రజల పక్షాన నిలబడకుండా పరోక్షంగా సోలార్ కంపెనీ వారికి అనుకూలంగా వ్యవహరించటం, నియోజకవర్గ రాజకీయ నాయకులు కొందరు సోలార్ కంపెనీ వారికి అనుకూలంగా వ్యవ హరిస్తూ తమ అనుచరుల ద్వారా లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని అది మంచి పద్ధతి కాదని, నిజంగా చిత్త శుద్ధి ఉంటే రైతుల పక్షాన పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలు పునిచ్చారు. సోలార్ కంపెనీ వలన ప్రజలు ఏ విధం గా ఇబ్బందులకు గురౌతారో చెప్పకుండా కొందరు మాజీ రాజకీయ నాయకులు కపట నాటకం ఆడుతు న్నారని ఆయన తెలిపారు. ప్రజల తిరుగుబాటు ముందు ఏ ప్రభుత్వం మైన పునరాలోచన చేయక తప్పదని, ప్రభుత్వం ఎంతటి కఠినమైన నిర్బంధాన్ని ప్రయోగించిన సోలార్ కంపెనీకి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమానికి సిద్ధంగా ఉన్నామని శ్రీనివాసులు తెలిపారు.

# పారాలీగల్ వాలంటీర్లకు నియామక పత్రాలు అందజేత



రేపల్లె, మేజర్‌న్యూస్: కక్షి దారులకు పారా లీగల్ వాలంటీర్లు నిస్వార్థంగా సేవలందిస్తూ చట్టాలపై పై అవగాహన కల్పించాలని సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం రేపల్లె న్యాయస్థానం ప్రాంగణంలో రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆదేశాల మేరకు ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సర్వీసెస్ వారి సూచనల మేరకు రేపల్లె న్యాయ సేవ అధికార సంస్థ పరిధిలో న్యాయస్థానానికి కక్షిదారులకు వారధిగా పనిచేసేందుకు ప్రజలను న్యాయ సహాయం అందించేందుకు వీలుగా వారిని చైతన్యవంతులుగా చేసేందుకు న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో విధులు నిర్వహించేందుకు ఆరుగురు పారా లీగల్ వాలంటీర్లను జిల్లా జడ్జి పార్థసారధి ఎంపిక చేశారని రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి తమ్మినేని వెంకటేశ్వర్లు తెలిపారు. పారా లీగల్ వాలంటీర్లుగా ఎంపికైన వారిలో సిహెచ్. నాగమల్లేశ్వరరావు, రాచా బత్తుని శ్రీనివాస రావు, సయ్యద్ తాహిర్ అహ్మద్, డాక్టర్ ఆలా మోషే, సామాజిక కార్యకర్తలు ఎం. నాగమల్లేశ్వరరావు, ఎం చిన్న యానాదిరావులు రేపల్లె మండలం న్యాయ సేవ అధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్లుగా ఎంపిక చేస్తూ ఉమ్మడి గుంటూరు జిల్లాల ప్రధాన న్యాయమూర్తి పార్థసారథి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం రేపల్లె కోర్టు హాలు నందు జరిగిన పారా లీగల్ వాలంటీర్ల శిక్షణ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి లీగల్ వాలంటీర్లకు నియామ పత్రాలు అందజేశారు. నిస్వార్ధంగా సేవలందించి ఉచిత న్యాయ సహాయం ప్రజల వద్దకు చేరువయ్యే విధంగా ప్రజలను చైతన్యవంతులు చేయాలని పారా లీగల్ దిశా నిర్దేశం చేశారు.

# యువకుడి మృతి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: పోలవరం గ్రామ పంచాయతీ పరిధిలోని చంద్రగిరి శ్రీరామ్ డైరీ వద్ద యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు కథనం మేరకు తాళ్లూరు మండలంలోని వితలాపురం గ్రామానికి చెందిన మహేష్ బాబు(37) గత ఆదివారం ఉగాది పండుగ రోజున ముండ్లమూరులోని తన సోదరుడు హనుమంతరావు ఇంటి వద్దకు వచ్చి భోజనం చేసి తిరిగి తాళ్లూరు మండలం వితలాపురం వెళుతూ చంద్రగిరి సమీపంలోని శ్రీరామ్ డైరీ వద్ద గేటు పక్కన ఉన్న రోడ్డు మార్జిన్ లో ఉన్న నీటి కాలువలో పడి మృతి చెందాడు. కాలువలో నీరు ఎక్కువగా ఉండటం వలన మూడు రోజులుగా శవం కనిపించలేదు. నీళ్లు తగ్గిన తర్వాత మృతదేహం బయటపడడంతో ఆ రోడ్డు మార్గంలో వెళ్లే ప్రజలు చూసి ముండ్లమూరు పోలీసు లకు సమాచారం అందించారు. విషయం తెలిసిన ఎస్సై వై. నాగరాజు, సంఘటన స్థలాని పరిశీలించారు. మృతదేహం బోర్లా పడి ఉండడంతో చుట్టు ప్రక్కల వారిని విచారించగా గళ్ళ చొక్కా, జీన్స్ ప్యాంట్, చెప్పులు ఆధారంగా వితలాపురం గ్రామానికి చెందిన రామలింగమ్మ రెండో కుమారుడు మహేష్ బాబుగా గుర్తించారు. మృతుడి తల్లి రామలింగమ్మ ఘటన స్థలానికి చేరుకొని కుమారుని మృతదేహం చూసి బోరున విలపించింది. ఎస్.హెచ్.ఓ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అర్హులైన దివ్యాంగులకు రుణాలు ఇప్పించాలి



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ శర్మను కలిసి మండలంలోని అర్హులైన దివ్యాంగులకు బీసీ కార్పొరేషన్ ద్వారా అందించే రుణాలలో ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం 5శాతం రిజర్వేషన్ అమలుపరచాలని కోరారు. నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితిరాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా వివరాలలోకి వెళితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అర్హులైన దివ్యాంగులకు బి.సి. కార్పొరేషన్ ద్వారా రుణాల కోసందరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు జీవో ఎం.ఎస్. నెంబర్.43 ప్రకారం 5శాతం రిజర్వేషన్ అమలుపరచాలని కోరుకుంటున్నామన్నారు. జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం విచారించి తమరే చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను. అలాగే వేటపాలెం మండలంలోని అర్హులైన దివ్యాంగులు దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పూర్తిగా పరిశీలించి వారికి రుణాలు ఇచ్చే క్రమంలో బ్యాంకుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను కూడా తమ విచారించి పరిష్కరించాలని కోరుకుంటున్నాము. దివ్యాంగులకు కార్యాలయాలలో ర్యాంపులు, వీల్ చైర్లుఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ను అమలు పరచాలని కోరుకుంటున్నామన్నారు. పై విషయాలకు సంబంధించిన అన్ని పత్రములు దీనితోపాటు జత పరచటం జరిగినదని తెలిపాము. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు ఇరుపనీ వెంకటేశ్వర్లు, సాలెహ, కొండలు, కృపారావు తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజాప్రతినిధిగా ప్రజల్ని కలవడం వారి సమస్యలు వినడం,పరిష్కరించడం ప్రధమ బాధ్యతగా భావిస్తున్నాను అని తెలియజేశారు బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. బాపట్ల పట్టణంలోని తెదేపా కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం కృషిచేస్తోంది.గత ఐదేళ్లు ఎలాంటి భరోసా లభించక సామాన్యులు అనేక కష్టాలు ఎదుర్కొన్నారు. తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక సతమ తమయ్యారు. అలాంటివారు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మరాజుని కార్యాల యంలో ప్రజలు నేరుగా కలిసి తమ సమస్యలను విన్నవి స్తున్నారు. పెన్షన్‌ల కోసం వృద్ధులు,వికలాంగులు, మహి ళలు, ఉద్యోగాల కోసం యువత,విద్య, వైద్య సాయం కోసం సామాన్యులు,తాము ఎదుర్కొంటున్న కష్టాల నుంచి గట్టెక్కేందుకు బాధితులు పెద్దఎత్తున తరలివ స్తు న్నారు. ఈ సందర్భంగా వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి విజ్ఞప్తి స్వీకరించి వారి సమ స్యల పరిష్కారానికి ఆయా విభాగాలతో సమన్వయం చేసుకుని వీలైనంత తొందరగా అందరి సమస్యలు పరి ష్కారానికి కృషి చేస్తానని ప్రజల అర్జీలు ఎంతమేరకు పరి ష్కారం అయ్యాయి,వాటి స్టేటస్ ను ఎప్పటికప్పుడు తెలి యజేయాలని అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.



## విజయ హాస్పిటల్‌లో ఓపిడి సేవలు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డులో గల విజయ హాస్పిటల్ నందు నూతన ఓపిడి సేవలు కీ.శే. ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ హాస్పిటల్ ప్రాంగణంలో వైద్య సేవలను పాత తరం విలువల స్ఫూర్తితో తక్కువ ఖర్చుతో బాపట్ల నియోజకవర్గ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని విజయ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ మీనా పేర్కొన్నారు. బుధవారం అధునా తనమైన డయాగ్నస్టిక్ సెంటర్ ను రెవరెండ్, డాక్టర్.వి. కృపాకర్ రావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు వ్యాధి నిర్ధారణ కోసం గుంటూరు విజయవాడ నగరాలకు పరీక్షలకు పంపించడం అవసరం లేకుండా అధునాతనమైన డయాగ్నస్టిక్ సెంటర్ ను ఏర్పాటు చేశారని ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్స్ : డాక్టర్ యాని మేరీ ప్రశాంతి, అజంతుల్లా, జ్యోతి, మునిరాజ్, మధు సాల్మన్, వినోద్ కుమార్, మానవతా సేవ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## 11వ తేదీలోపు దరఖాస్తు ఫారాలను అందజేయాలి

**- ప్రిన్సిపాల్ కర్తర్ సింగ్ గుర్జర్**



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని రాజపల్లి కేంద్రీయ విద్యాలయ నందు 2025-26 విద్యా సంవత్సరంగాను రెండవ తరగతి నుండి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్నటు వంటి తరగతులకి రిజిస్ట్రేషన్ బుధవారం ఉదయం 10 గంటల నుండి 1.1.04.2025 సాయంత్రం 4 గంటల వరకు (ఆఫ్ లైన్ మూడ్‌లో) ప్రారంభమవుతుంది. రిజిస్ట్రేషన్ ఫారాలను విద్యాలయ వెబ్ సైట్ నుండి లేదా విద్యాలయలయం నందు పొందగలరు. పూర్తి చేసిన రిజిస్ట్రేషన్ ఫారాలను అన్ని పని దినాలలో కేంద్రీయ విద్యాలయ రాజంపల్లి నందు తప్పనిసరిగా ఈనెల 11వ తేది సాయంత్రం 4 లోపు సమర్పించాలని కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ కర్తర్ సింగ్ గుర్జర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అధ్యక్షునిగా ఏకగ్రీవ ఎన్నిక



దొనకొండ, మేజర్‌న్యూస్: దొనకొండ మండల ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అధ్యక్షుడిగా మండలంలోని లక్ష్మీపురం గ్రామఫీల్డ్ అసిస్టెంట్ వల్లపునేని కేశవను ఉపాధ్యక్షుడిగా, ఇండ్లచెరువు ఫీల్డ్ అసిస్టెంట్ దయ్యాల బాలయ్యను, సెక్రెటరీగా సత్యనారాయణ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ సిబ్బం ది వారిని పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ అభినందనీయం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శిలంవారిపల్లె గ్రామంలో శ్రీరామనవమి, అంకాలమ్మ పోలేరమ్మ ఉత్సవాల సందర్భంగా శిలంవారిపల్లె యూత్ ఫోర్స్ అధ్వర్యంలో ఆర్.సి.సి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని టోర్నమెంట్ మైకు, షామియాను సమకూర్చిన గ్రామానికి చెందిన కొట్టే శ్రీనివాసులు(మేస్త్రీ) అన్నారు. క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం సందర్భంగా శ్రీను మాట్లాడుతూ గ్రామీణ వాతావరణంలో క్రీడాస్ఫూర్తిని నింపేలా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం క్రీడాకారుల మధ్య సోదరభావం పెంపొందిస్తున్నట్లు అంతేకాకుండా క్రీడలు శారీరక మానసిక ప్రశాంతత ఇస్తున్నట్లు క్రీడాకారులు వివాదాలకు తావులేకుండా టోర్నమెంట్ విజయవంతం చేయాలని శ్రీను అన్నారు.

## ఉపాధి హామీ పనులతో సమగ్ర అభివృద్ధి



సంతమాగులూరు మేజర్‌న్యూస్: సమాజంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేసుకోవచ్చునని డ్వామా పిడి విజయలక్ష్మి అన్నారు మండలంలో 2023-24 సంవత్సరానికి సంబంధించి గ్రామాలలో సామాజిక తనిఖీ బృందాలు పర్యటించిన తర్వాత బుధవారం మండల కాంప్లెక్స్ భవనంలో ఉపాధి హామీ కార్యాలయం వద్ద ప్రజా వేదికను నిర్వహించారు 2023-24 సంవత్సరానికి గాను మండలంలో 895 పనులకు గాను 12'22'72'641 రూపాయలు వెచ్చించి పనులు నిర్వహించినట్లు పిడి విజయలక్ష్మి తెలిపారు పూర్తి చేసిన పనులలో 36 పనులను పంచాయతీరాజ్ శాఖ ద్వారా నిర్వహించగా ఒకటి గ్రామీణ నీటి సరఫరా విభాగం ద్వారా నిర్వహించినట్లు ఆమె తెలిపారు మొత్తం వ్యయంలో 8 కోట్ల 76'96'196 రూపాయలను కూలీలకు చెల్లించగా మూడు కోట్ల 45'76'465 రూపాయలను మెటీరియల్ కు చెల్లించినట్లు వారు తెలిపారు ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు రోజువారి వేతనం 295 రూపాయలకు తగ్గకుండా చెల్లించాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో పిడి విజయలక్ష్మి తో పాటు జిల్లా విజిలెన్స్ అధికారి శోభన్ ఏ పి డి కోట నాయక్ ఏపీవో నాయక్ ఎండిఓ జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు

## పాస్టర్ ప్రవీణ్‌కుమార్ కోసం నిరసన ప్రదర్శన, ఎమ్మార్వోకు వినతి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: పాస్టర్ ప్రవీణ్‌కుమార్ మృతికి నియోజక వర్గంలోని మూడు మండలాల పాస్టర్లు వారి సంఘ సభ్యులు ప్రవీణ్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని త్రిపురాంతకంలోని పాత పోలీస్ స్టేషన్ దగ్గర నుండి ప్రధాన రహదారిలో గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వరకు పెద్ద ఎత్తున తమ సంతాపం తెలుపుతూ ప్లకార్డులు పట్టుకొని ప్రదర్శన చేశారు. అనంతరం స్థానిక మండల రెవెన్యూ తాసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. అక్కడి నుండి త్రిపురాంతంలోని ఆర్టీసీ బస్టాండ్ సముదాయంలో మానవహారంతో పెద్దఎత్తున మోకాళ్ళపై ప్రార్థన చేశారు క్రైస్తవుల ఐక్యత వర్ధిల్లాలని రాష్ట్రంలో క్రైస్తవులపై దాడులు జరగకూడదని కొందరు తమ సందేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు ఎర్రగొండపాలెం త్రిపురాంతకం మండలాల పాస్టర్‌లతోపాటు సంఘ సభ్యులు పాల్గొని సంతాపం వ్యక్తం చేసి ప్రార్థన చేశారు.

## ఎస్పీని కలసిన యారవ శ్రీనివాసులు



పామూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్‌ను తెలుగుదేశం పార్టీ కనిగిరి నియోజకవర్గ యువ నాయకులు యారవ శ్రీనివాసులు, పామూరు మండల క్లస్టర్ ఇంచార్జ్ గుంటుపల్లి శ్రీనివాసులు మర్యాద పూర్వకంగా కలిశారు. పీసీపల్లి మండలంలోని దివాకరపల్లి వద్ద బయోగ్యాస్ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ వస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసన ప్రతిష్ట బందోబస్తుతో పాటు శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు బాగున్నాయని వివరించారు.

## ఉమా మనోవికాస కేంద్రంలో ఆటిజం డే




ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని ఉమా మనో వికాస కేంద్రంలో వరల్డ్ ఆటిజం డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా డా.కె. రాధిక (రిమ్స్ ఒంగోలు) , డా.కె.డేవిడ్(పీడియాట్రిషియన్) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్ధులచే కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా డా.డేవిడ్, డా.రాధికలు మాట్లాడుతూ ఆటిజం అనేది న్యూరో డెవలప్‌మెంటల్ డిసార్డల్ వీరిలో స్టీరియో టైపిక్ బిహేవియర్ ఉంటుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు తగిన శిక్షణ ఇప్పించాలన్నారు. సంస్థ డైరెక్టర్ ఎస్‌పి రెడ్డి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు.

# భారీగా తరలిన టిడిపి నాయకులు కార్యకర్తలు



పామూరు, మేజర్‌న్యూస్:పీసీపల్లి మండలంలోని దివాకరపల్లి గ్రామ సమీపంలో రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమానికి పామూరు మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి బుధవారం టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ద్విచక్రవాహనాలు, టెంపోలు, ప్రవేట్ బస్సుల్లో వెళ్లారు. శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా బయోగ్యాస్ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపు మేరకు టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు టిడిపి భారీ సంఖ్యలో నాయ కులు తరలి వెళ్లారు. టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగు రైతు ఒంగోలు పార్ల మెంట్ అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పువ్వాడి రామారావు, సయ్యద్ అమీర్ బాబు,మార్నేని రామకృష్ణ, యిర్రి కోటిరెడ్డి, ఆకుపాటి వెంకటేష్, దారపనేని కొండబాబు, షేక్. గౌస్ బాషా, పందిటి హరీష్, షేక్. హాజీ గౌస్, అడుసుమల్లి ప్రభాకర్, గుంటుపల్లి శ్రీనివా సులు,కమ్మ బాలకృష్ణ, చీమలదాన్నె రవీంద్ర, తలుపుల మాల్యాద్రి, అడుసు మల్లి నరసింహులు, దారపనేని సుబ్బారావు, మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.

# భైరవకోనలో ఎస్పీ ఎఆర్ దామోదర్ పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో బుధవారం జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా యస్పీ ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం వేదపండితులు మంత్రోచ్ఛరణల మధ్య యస్పీ, ఇతర అధికారులకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ దామోదర్ శ్రీత్రిముఖ దుర్గభర్గులేశ్వరస్వామి, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలను దర్శించుకుని అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం ఇఓ డి.వంశీకృష్ణారెడ్డి, కార్యనిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు సూచనలమేరకు దేవస్థానం అర్చకులు పూలమాలతో దేవస్థానం శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వదించారు.అనంతరం భైరవకోన విశిష్టతను అర్చకులు ఎస్పీ దామోదర్ కు వివరించారు. ఈకార్యక్రమంలో ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ వెంట కనిగిరి డియస్పీ సాయిఈశ్వర్ యశ్వంత్, యస్‌బి సిఐ రాఘవేంద్ర, పామూరు సిఐ భీమానాయక్, స్థానిక యస్ఐ ఆర్.సుమన్, పోలీసు సిబ్బంది, దేవస్థానం సిబ్బంది ఉన్నారు.

## జిల్లా ఎస్పీ దామోదర్‌ను సత్కరించిన మండల టిడిపి నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బుధవారం మండలకేంద్రమైన సిఎస్ పురం పోలీసుస్టేషన్ సందర్శనకు వచ్చిన జిల్లాఎస్పీ ఏ.ఆర్.దామోదర్‌ను మండలానికి చెందిన పలువురు టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ దామోదర్‌ను శాలువాలతో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో శాంతిభద్రతల సమస్యలు ఇతర సమస్యల గురించి నాయకులను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా శాంతిభద్రతలకు పోలీసువారికి సహకరించి ఫ్రెండ్లీపోలీసుగా భావించాలని సమస్యల పరిష్కారానికి పోలీసుశాఖ కృషిచేస్తున్నట్లు ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ దామోదర్‌ను కలిసినవారిలో మండల టిడిపి ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, పారిశ్రామికవేత్త గుంటిమడుగు శ్రీనివాసవర్మ, జిల్లా షీప్ సొసైటీ అధ్యక్షుడు తోడేటిగోపి, ఉపసర్పంచ్ పి.నరసయ్య, బొబ్బూరి రమేష్,మండల తెలుగు యువత ప్రధానకార్యదర్శి చెరుకుపల్లె వెంకటరెడ్డి, బత్తుల వెంకటాద్రి,పాలకొల్లు వెంకటరెడ్డి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టీచర్ రవీంద్ర, ఇండ్ల శ్రీను, ఆర్.వెంకటేశ్వర్లు, బండారు మల్లికార్జున, పలువురు నాయకులు ఉన్నారు.

## ముస్లీం సమాజానికి కూటమి ప్రభుత్వం తీరని ద్రోహం

### కాంగ్రెస్ ఎస్ఎన్‌పాడు కో ఆర్డినేటర్ పాలపర్తి విజేష్‌రాజ్



సంతనూతలపాడు, మేజర్ న్యూస్ : వక్ఫ్ సవరణ బిల్లుకు కూటమి ప్రభుత్వం మద్దతు పలికి కూటమి ప్రభుత్వం ముస్లీం సమాజానికి తీరని ద్రోహం చేసిందని కాంగ్రెస్ పార్టీ సంతనూతలపాడు నియోజకవర్గ కో ఆర్డినేటర్ పాలపర్తి విజేష్ రాజ్ అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లును మోది ప్రభుత్వం ప్రవేశపెడితే ఏపి కూటమి సర్కార్ మద్దతు పలకడంపై విజేష్ రాజ్ పత్రికా ప్రకటన ద్వారా మండిపడ్డారు. తెలుగు దేశంపార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ముస్లింల హక్కులను కించపరుస్తూ వారి రాజ్యాంగసమ్మత హక్కులను హరించేందుకు చేసిన కుయుక్తి ఇప్పుడు బహిర్గతం అయ్యిందన్నారు. ముస్లింలకు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను హరించడానికే వక్ఫ్ సవరణ బిల్లును మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. మైనారిటీల మనోభావాలను దెబ్బతీయడమే మోదీ అజెండా. ఈ అప్రజాస్వామికమైన బిల్లుకు టీడీపీ, జనసేన పార్టీల మద్దతు తెలపడం దారుణం అన్నారు. తెలుగుదేశం పార్టీ ఇప్పటి వరకు సెక్యులర్ ముసుగులో ముస్లింలను మోసం చేస్తూ వచ్చింది. కానీ వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు ఇవ్వాలని చంద్రబాబు విప్ జారీ చేయడం వల్ల ఆయన అసలు స్వరూపం బయటపడింది. చంద్రబాబు ముస్లింల హక్కులను హరించేందుకు నమ్మకద్రోహం చేశారు. అతను ముస్లింలకు వ్యతిరేకంగా పనిచేసే వ్యక్తిగా మరోసారి రుజువైంది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ తరఫున, మేము ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ముస్లింల హక్కులను కాపాడేందుకు, వారి భవిష్యత్తును రక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుంది. వక్ఫ్ భూముల పరిరక్షణ, ముస్లింల హక్కుల కోసం మా పోరాటం ఇక మరింత ఉధృతం చేస్తామని పాలపర్తి విజేష్ రాజ్ హెచ్చరించారు.

## సోము వీర్రాజుకు శుభాకాంక్షలు తెలిపిన చీరాల బీజేపీ నేతలు



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ నేషనల్ బీజేపీ కౌన్సిల్ సభ్యులు సోము వీర్రాజు 2 వ సారి ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం సందర్భంగా బాపట్ల బీజేపీ మాజీ అధ్యక్షులు మువ్వల వెంకటరమణరావు, బాపట్ల పార్లమెంట్ కన్వీనర్, సీనియర్ న్యాయవాది బండారు పల్లి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో చీరాల బీజేపీ నాయకులు అమరావతికి చేరుకొని సోము వీర్రాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శంకర్ శెట్టి నాగేశ్వరావు, కాకర్ల వెంకటేశ్వర్లు, మేడికొండ భరణి రావు, పింజల లలిత నంద ప్రసాద్, నాశన మణి కుమార్, నాసిక శివాజీ, వేముల సాయి, మాచర్ల శ్రీనివాస రావు, నాశన వీర కుమార్, తడవర్తి చంద్ర, బీరక శ్రీనివాస్, గొల్లప్రోలు కాళికా,చీరాల మండలం అధ్యక్షురాలు గుద్దంటి భవాని,ఏం. సుజాత, చీరాల రూరల్ అధ్యక్షులు బక్క మనోహర్ రెడ్డి, చీరాల నియోజకవర్గం బాధ్యుడు అరవపల్లి కుమార్ పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలసిన యారవ శ్రీను



పామూరు, మేజర్‌న్యూస్: బయోగ్యాస్ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి పీసిపల్లి మండలంలోని దివాకరపల్లి గ్రామానికి వచ్చిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను కనిగిరి నియోజకవర్గ టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు గౌరవ ప్రధమంగా కలిశారు. పుష్ప గుచ్ఛం అందజేశారు. భుజం తట్టి బాగున్నావా బాగున్నావా శ్రీను అని సంబోధించారు. మీ సహకారంతో త్వరలో కనిగిరి నియోజకవర్గ రూపు రేఖలు మారబోతున్నాయని మంత్రి నారా లోకేష్ కు తెలిపారు.